క్లుప్తంగా

ఎమ్మెల్యే పాల్గుణ పరామర్శ



సర్పంచ్ రమేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

అరకులోయ టౌన్: బస్కి పంచాయతీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నాయకులతో కలిసి రమేష్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఏఎంసీ చైర్మన్ రాజారమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కొర్రా గాసి, నాయకులు సాంబ, నర్సింగ్, రామారావు, లక్ష్మీ, దివ్య, నగేష్, రాధ, సింహచలం, బాబూరావు, భాస్కర్‌రావు, కిరణ్ పాల్గొన్నారు.

కాలేజీ భవనానికి మరమ్మతులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల భవనానికి మరమ్మతులు చేపడతామని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీర్(జేఈ) అభిషేక్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి కళాశాల భవనంలోని ఓ గదిలో చిన్నపాటి పెచ్చులూడి పడడంతో పాటు గోడలు బీటలు వారాయి. విషయాన్ని తెలుసుకున్న ఐటీడీఏ పీవో అభిషేక్ ఆదేశాల మేరకు కళాశాలను సందర్శించి భవనాన్ని పరిశీలించినట్టు జేఈ శనివారం తెలిపారు. త్వరలో కళాశాల భవన మరమ్మతు పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు.

సెల్ టవర్ పనులు ప్రారంభం

కొయ్యూరు: మండలంలోని బంగారంపేటలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణ పనులకు టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు నర్సి కిరణ్ శనివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల ఏర్పాటుతో సిగ్నల్ సమస్య తీరనున్నట్టు చెప్పారు. సెల్‌టవర్ల కోసం అరకు ఎంపీ గొడ్డేటి మాధవి విశేష కృషి చేశారన్నారు.

ప్రకృతిసాగుపై అవగాహన



విత్తనాలు నాటుతున్న రైతులు

గంగవరం: ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం మోడల్ విధానం ద్వారా రైతులకు నిరంతరం ఆదాయం వచ్చే మార్గాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మొల్లేరులో కొటికలపూడి వెంకటలక్ష్మి అనే మహిళా రైతు తన పొలంలో ఏటీఎం మోడల్‌లో చేపట్టిన తీగ, గడ్డిజాతి ఆకుకూరలు, కూరగాయల సాగును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ బలిజి నూకేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గంగరాజు, కాటమస్వామి, సురేష్, రాము, వెంకటేశ్, మహేష్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి సాగులో రైతులు విత్తనాలు నాటారు.

విత్తనశుద్ధిపై అవగాహన

కొయ్యూరు: మండలంలోని కినపర్తి, చుట్టుబంద, తీగలమెట్ట, శరభన్నపాలెం గ్రామాల్లో విత్తనశుద్ధిపై గ్రామ స్వరాజ్య సమితి ప్రకృతి వ్యవసాయ నిపుణుడు గణేష్ రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విత్తనశుద్ధితో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

108లో ప్రసవం



శిశువును అందజేస్తున్న సిబ్బంది

అనంతగిరి: మండలంలోని ఎస్.ఆర్.పురం పంచాయతీ చీమిడివలస గ్రామానికి చెందిన సన్యాసమ్మ అనే గిరిజన మహిళ పురిటినొప్పులతో బాధపడుతుండగా, కుటుంబసభ్యులు 108కు శనివారం సమాచారం అందించారు. ఆమెను ఎస్.కోట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువై ప్రసవమవడంతో ఆడబిడ్డను జన్మనిచ్చింది. తల్లి, బిడ్డను ఎస్.కోట ఆస్పతికి తరలించారు. వారు ఆరోగ్యంగా ఉన్నట్టు 108 సిబ్బంది తెలిపారు.

పశువ్యాధులపై అప్రమత్తం

ముంచంగిపుట్టు: కిలగాడ, దార్రెల పంచాయతీల్లో కిలగాడ పశువైద్యాధికారి మత్స్యరాస సౌజన్యదేవి శనివారం పర్యటించారు. పశువులకు డీవార్మింగ్ చేశారు. పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు జాగ్రత్తలను రైతులకు వివరించారు. పశువులకు అనారోగ్యమైతే తక్షణమే సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.

మహానేతా.. మనసాస్మరామి

- ఘనంగా వైఎస్సార్ జయంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు
- తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు



సీలేరులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సాంబమూర్తి తదితరులు



రంపచోడవరంలో మహానేత విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న నేతలు



అడ్డతీగలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఏపీసీసీ కార్యదర్శి సత్తిబాబు తదితరులు



రాజవొమ్మంగిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



దేవీపట్నంలోని వేడుకలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



కూనవరంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



రాజుపేటలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు



లింగాపుట్టులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, నేతలు



హుకుంపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు



పాడేరులో అనాథ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నేతలు

సాక్షి, పాడేరు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను జిల్లాలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు దుస్తులు, చీరలు, రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పాలు, రొట్టెలు, బిస్కెట్లు, పండ్లు అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవ వేడుకగా జరుపుకున్నారు. రైతులకు వైఎస్సార్ రైతు భరోసా నగదు, విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతరత్రా ప్రముఖులు మాట్లాడుతూ బడుగుల ఆశాజ్యోతి వైఎస్సార్ అని కొనియాడారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా అభివర్ణించారు. రాజన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికి గుర్తుందని, ఆయన ఆశయాల సాధన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నార న్నారు. బడుగు, బలహీన వర్గాలతో అందరినీ ఆదుకున్న మహానేత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. పాడేరులోని పాతబస్టాండ్ పాతబస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్బ నరసింగరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించి ప్రాణదాతగా నిలిచారని, వైద్యులకు మహానేత సేవలు ఆదర్శనీయమన్నారు.

మహానేత సేవలు మరువులేనివి

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో మహానేత విగ్రహానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. క్లాప్ మిత్ర కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, మండల కన్వీనర్ గణబాబు, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల పాలిట దైవం వైఎస్సార్

మహానేత డాక్టర్ వైఎస్సార్ పాలనలో ఎంతో మేలు జరిగిందని, కార్పొరేట్ వైద్యంతో ఎందరో గిరిజనుల ప్రాణాలను కాపాడి దైవంగా చిరస్థాయిగా గిరిపుత్రుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు అన్నారు. గొందెల్లి పంచాయతీ లింగాపుట్టులో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలో పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ రమణమూర్తి, ఎస్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి కిముడు విశ్వప్రసాద్‌నాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా సురేష్‌కుమార్, పట్టణ యువజన విభాగ కార్యదర్శి డి.పి.రాంబాబు. నాయకులు సింహాచలం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి ఆశయాల కోసమే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం

మహానేత వైఎస్సార్ ఆశయ సాధన కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని ఏర్పాటుచేశారని పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. పాడేరు, లింగాపుట్టులో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. మహానేత విగ్రహాలకు



లింగాపుట్టులో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ వెంకటలక్ష్మి

పూలమాల వేసి నివాళులర్పించారు. లింగాపుట్టులో పేదలకు చీరలు పంపిణీ చేశారు. జి.మాడుగుల మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు, సర్పంచ్ హనుమంతరావు, నాయకులు సింహాచలం పాత్రుడు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలో జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కమిడి అశోక్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు ఆనంద్‌కుమార్, శత్రుగున్, నాయకులు చిన్నారావు, భాస్కర్, పరశురాం, అశోక్, అప్పలరాజు, పూర్ణ, సుందర్‌రావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కిరసాని శ్యామ్ సుందర్ సేవ ట్రస్టు తరఫున సంస్థ వ్యవస్థాపకులు, ఏఎంసీ డైరెక్టర్ రామదాసు ఆధ్వర్యంలో పేదలకు గొడుగులు, రగ్గులు పంపిణీ చేశారు. ఏయూ ప్రొఫెసర్ బైరాగిరెడ్డి, ఏడీ అశ్వత్థామ, నాయకులు రఘునాథ్, ప్రకాష్, సుస్మిత, సుంత్ర, అర్జున్, గాసి, ఉపాధ్యాయుడు గంగన్నపడాల్ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శెట్టి గంగధర్ స్వామి, బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మురళీ మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారమేష్, వైస్ ఎంపీపీ ఆనందరావు, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, వెంకటరావు, సుబ్బారావు, ఎంపీటీసీలు పద్మ, విజయ, నాయకులు శాంతి, సద్దు, లీలారాణి, శ్రీరాములు, కృష్ణారావు, మల్లేష్, కన్వీనర్ గణపతి, బబిత తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, సర్పంచ్ అప్పారావు, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, కృష్ణమూర్తి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. గుమ్మ, పెదబిడ్డ పంచాయతీల్లో వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింహాద్రి, ఈశ్వరరావు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పెంటమ్మ, ఎంపీటీసీ జయశ్రీ, ఎర్రునాయుడు, రాంబాబు, శివలింగంనాయుడు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్‌లు రమేష్, భాగ్యవతి, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, నేతలు మత్స్యలింగం, జగబందు, కొండలరావు, జయదేవ్, సన్యాసిరావు, రాజారావు, రామ్మూర్తి, తిరుపతి, పులిరాజు, నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: హుకుంపేటలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, పార్టీ యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, నాయకులు రవిప్రసాద, చినసత్యం తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు తదితరులు మోదకొండమ్మ ఆలయంలో పూజలు చేశారు. మార్కెట్ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, సర్పంచ్‌లు కృష్ణారావు,



మారేడుమిల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

రవిశంకర్, నాయకులు సూరయ్య, గంగాభవానీ, కొండబాబు, సింహాచలం, చంద్రబాబు, కనకరాజు, లక్ష్మణరావు, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ బోయిన కుమారి, జిల్లా ఎస్టీ కమిషన్ సభ్యుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ సుభద్ర, బొబ్బిలి లక్ష్మి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, వార్డు సభ్యుడు మణి, నాయకులు అంద్రయ్య, సూరిబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మంలంలోని నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, నాయకులు సత్యనారాయణ, సూరిబాబు, వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: స్థానిక మార్కెట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ సాంబమూర్తి, నేతలు వెంకట్రావు, గణేష్, బుజ్జి, స్వర్ణలత, టీడీపీ నేతలు బోర్రకృష్ణ, సన్యాసిరావు, కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణ, సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసీ ఉలవల లక్ష్మీ, అన్నవరం డైరెక్టర్ కారుకోడి పూజ, నాయకులు సింహాద్రి, శేఖర్, చిటుకలయ్య రెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ రత్నరాజు, ఉప సర్పంచ్ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఏపీసీసీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు, నాయకులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు చీడిపల్లి అప్పారావు, ఎంపీటీసీ కనిగిరి గంగదుర్గ, నాయకులు శాంతకుమారి, కుశరాజు, దుర్గాప్రసాద్, రాణి, రాము, రాంబాబు, బుజ్జి తదతరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: పెదభీంపల్లిలోని కొండమొదలు పునరావాస కాలనీలో జరిగిన వేడుకలో ఎంపీపీ కుంజం మురళీ, నాయకులు బాబ్జి, మురళీ, పెద్దబ్బాయిదొర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: పాత బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మేరుకుల, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు గంగాధర్, వెంకట రామారావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, మండల వ్యవసాయ సలహా చైర్మన్ ఇంటి పూర్ణానందం, సొసైటీ అధ్యక్షుడు ఎస్.కొండలరావు, మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ గుజ్జా బాబు, నాయకులు మోహన్‌రావు, భరతమూర్తి, సునీత, పాపారావు, దివాకర్, ప్రేమ్‌చంద్, నాగేంద్ర, పూర్ణ, లక్ష్మణరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన వేడుకల్లో జేఎస్‌సీ గోసు ప్రశాంత్, మండల కన్వీనర్ తానికొండ వాసు, నాయకులు వెంకట్, కుమార్, లక్ష్మి, ప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, సర్పంచ్‌లు కలుముల అక్కమ్మ, వెంకటేశ్వర్లు దొర, జెడ్పీటీసీ బేబిరత్నం, , ఏట కె.విశ్వనాథ్, సర్పంచ్‌లు కామరాజుదొర, కురసం అక్కమ్మ, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నరసింగరావు



పేదలకు రగ్గులు, గొడుగులు పంపిణీ చేస్తున్న రామదాసు తదితరులు



అరకులోయలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు రోషిణి, నేతలు



దుంబ్రిగుడలో వైఎస్సార్ చిత్రంపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ, నేతలు



అనంతగిరిలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ నీలవేణి తదితరులు



పేదలకు దుస్తులు టీచర్స్ ఫెడరేషన్ నాయకులు సింహాద్రి, ఈశ్వరరావు తదితరులు



ముంచంగిపుట్టులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, నేతలు

వీఆర్ పురం: మండలంలో జరిగిన వేడుకలో సర్పంచ్ పిట్టా రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, కన్వీనర్ సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాబు, నాయకులు శ్రీనివాస్, సత్తిబాబు, ఉమ, వెంగళరావు, కాంతారావుతదితరులు పాల్గొన్నారు.

మోతుగుడెం: పొల్లూరు, మోతుగూడెం, డొంకరాయి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఆకేటి సీత, నాయకులు ఉమామహేశ్వరి, శ్రీను, కృష్ణ, నారాయణమూర్తి, వేగరాజు, రమాదేవి, పార్వతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలో జరిగిన వేడుకలో పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ లక్కోండ రవికుమార్, కో–ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, మండల జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), సర్పంచ్ కొండా జాకబ్, వైస్ సర్పంచ్ బొడ్డేటి వీరబాబు, నాయకులు గంగరాజు, చంటి, సతీష్, సునీల్ కిషోర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..



గంగవరంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, నేతలు



రేఖపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



మోతుగుడెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ సీత, నేతలు



పెదబయలులో మోదకొండమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న పార్టీ నాయకులు



జీకే వీధిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నేతలు



జి.మాడుగులలో కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ, నేతలు



నల్లగొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రమేష్ తదితరులు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట



గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

చింతపల్లి: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని అంజలి శనివారం పంచాయతీలోని గున్నమామిడి, మాడేంబంద, కొత్తమాడెంబంద, ఊసిరిపుట్టు, బూసలకొట, జంగంమెట్ట గ్రామాల్లో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 256 గడపలను ఆమె సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. గిరిజన ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేస్తోందన్నారు. ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, సర్పంచ్ రాజుబాబు, మండల అధ్యక్షుడు రవి, మండల కన్వీనర్ గణబాబు తదితరులు పాల్గొన్నారు.

కెజీబీవీ ప్రిన్సిపాల్‌గా సుమమాధురి

చింతపల్లి: చింతపల్లి కెజీబీవీ ప్రిన్సిపాల్‌గా సుమమాధురి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జిగా పనిచేస్తున్న పార్వాతమ్మ అక్కడే ఉపాధ్యాయుని వృత్తిలో కోనసాగనున్నారు.

వైద్యాధికారిగా సుష్మ బాధ్యతల స్వీకరణ

రాజవొమ్మంగి: స్థానిక పీహెచ్‌సీలో రెండవ వైద్యాధికారిగా డాక్టర్ జి.సుష్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మెరుగైన వైద్యం అందిస్తానన్నారు.

'ప్రజాధనం దుర్వినియోగం'

వీఆర్ పురం: మండల కేంద్రంలో స్థానిక టీడీపీ నాయకుడు, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి తన సొంత ఇంటికి ప్రజాధనంతో సీసీ రోడ్డు నిర్మించినట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాడియం గోపాల్, రాష్ట్ర నాయకులు ముత్యాల శ్రీనివాస్, మాచర్ల గంగులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు చెప్పారు. రేఖపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ నాయకుడు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. జేసీఎస్ మండల కన్వీనర్ సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

కూనవరం: మండల కేంద్రంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటిస్తున్నట్టు పార్టీ వర్గాలు తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొంటారని పార్టీ శ్రేణులు తరలిరావాలని పేర్కొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



విజేతలతో డీఎస్పీ వేణుగోపాలరావు, ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు

అనంతగిరి: గిరిజన యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వేణుగోపాలరావు అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని సూర్యవాణి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నీ శనివారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వేణుగోపాలరావు, ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎస్ఐ రాము పాల్గొన్నారు. విజేతలకు ట్రోఫీ, షీల్డ్‌లను అందజేశారు. స్పోర్ట్స్ క్లబ్ నిర్వహణకు సామాజిక భవనం మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. యువత పెద్ద ఎత్తున వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. జోనల్ అధ్యక్షుడు జంగం జోసీ, జై భీమ్ కన్వీనర్ కోన ప్రకాష్, కో ఆప్షన్ సభ్యుడు మదీనా, పీడీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

జీడి మొక్కల పంపిణీ

ముంచంగిపుట్టు: జర్రెల పంచాయతీ బాపనపుట్టు గ్రామంలో గిరిజన రైతులకు జీడి మొక్కలను ఎంపీపీ అరిసెల సీతమ్మ శనివారం పంపిణీ చేశారు. సర్పంచ్ నాయకం భాగ్యవతి, మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, ఏపీవో సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.